సర్వేశ్వర శతకము

13095

సర్వేశ్వరశతకము

[ప్రకృతిమూలమున భగవంతుని గొనియాడు శతకము]

గ్రంథకర్త:

"భారతగర్భ రామాయణము" ను వ్రాసిన

కవితాకోవిద

దావిపాటి లక్ష్మీనారాయణ

రాజ్యలక్ష్మీ ముద్రాక్షరశాల,

నరసరావుపేట.

1000 ప్రతులు

1935

[[illegible]

శ్రీరాములు

సర్వేశ్వర శతకము

రమ్యానుపమానధీర, వరసచ్చిత్సార, స్వాత్మస్థవి
స్తారా, జ్ఞానివిరాగి యోగిజనహృత్సంచార సద్వంశసం
ధారా, సజ్జనచిత్తచోర, యధికోదారా, గభీరా, నిరా
కారా కిల్బిషదూర, కైగొనుసమస్తారంబు సర్వేశ్వరా॥ 1

— భగవచ్ఛక్తి —

శా॥ చీమం జూచినయంతఁ దోఁచెను భవత్సృష్టిప్రభావం బహో
యేమీ, యబ్బుర మింత చిన్నక్రిమికెట్లోతి నిర్మించినా
వో ముక్కుం గనులం బదాంబుల శిరంబున్ నాడులున్ శ్రోత్రముల్
రోమంబుల్ పలురోగముల్ రుధిరమున్ లోకేశ సర్వేశ్వరా॥ 2

మ॥ ఒకసీన్ రూపమునందుఁ బోలి యొరు వేఱొక్కండు గానంగరా
దొకదాఁ; యాకృతిమార్పు లెంతయును నుండున్, వింతగా నొక్కపో
లిక సత్వంబుచరక్రిమిద్వయము గాలింపన్ గనన్ రాదుగా
సకలాధీశ్వర యేమి నీమహిత దక్షత్వంబు సర్వేశ్వరా॥ 3

మ॥ ఒకపల్లె గల రెండుకోట్ల మనుజు లొక్కొక్కండు వేర్వేఱుగో
రిక లాశోపాలుగల్గుఁ బల్లెగమియుర్విం బెక్కులక్షల్ మను
ష్యకదంబంబుల వేషభాషలు పనుల్ జాత్యాదిభేదంబు లె
న్నకదా యుండఁ బాఱమెల్లు వహయింతో దేవ సర్వేశ్వరా॥ 4

శా॥ ఈవంభోధితరంగ మాపఁగల వివేకాలమున్ వెక్కసున్
రావింపన్ మగవాని భామినిగ మార్పంజాలు నీవే పున
ర్జీవింగా మృతుఁజేయనోపుదువు సచ్చిత్సార నీముందటన్
భావింపన్ నరుఁడెంతవాఁడు సకలాంతర్వర్తి సర్వేశ్వరా॥ 5

శా॥ ఈక్షోణీరుహసంఖ్యఁ జెప్పఁదరమే యీరాలుచున్నట్టి జీ
ర్ణాక్షీణోరుదళంబు లందు శిథిలంబౌ పర్ణమున్ దీనినే
శిక్షన్ రెమ్మల నీనలన్ వలవలెం జేయంగనౌ నౌర ని
దక్షత్వంబు నెఱుంగ నాతరమె యాత్మారామ సర్వేశ్వరా॥ 6

—♦ వృక్షములు ♦—

శా॥ భూజౌఘం బచరంబు గాన తమ పెంపుల్ వ్యాప్తినిచ్ఛించియుఁ
బీజంబుల్ తమక్రింద నున్న భువియందే రాల్పు నచ్చోటునం
దేజన్మించినఁ దిండిలేకవి మృతిం జెందుంగదా వానిని
మోజౌరీతుల దూరభూములకుఁ గొంపోవఁ గోర్కె సర్వేశ్వరా॥ 7

శా॥ తిక్తంబై కద వేప పండ్లవి మహాదేవా విహంగాళికిన్
భుక్తిం జేసితిగాదె యచ్చటచటన్ వ్యోమంబునంబోవుచున్
రక్తిన్ రెట్టలు వైవ విత్తులు పడుం దద్భూరుహవ్యాప్తికిన్
యుక్తం సల్పితి నీపనుల్ తెలియువారున్నారె సర్వేశ్వరా॥ 8

శా॥ దారింబోయెడునట్టి మానవుని పాదంబందునం గ్రుచ్చుకోన్
బాటన్ వేయునుగాదె దూరముగ నా పల్లేరుగాయన్ మహో
దారా యచ్చట నంకురించు నదియుం దద్భూమిజవ్యాప్తి నీ
వీరీతిన్ ఘటియించి నావపుర యేమీ ప్రజ్ఞ సర్వేశ్వరా॥ 9

మ॥ పగులుం గ్రిక్కున బెండకాయలు లలిన్ ఘట్టించు నాకస్మికం
పుగతిన్ విత్తులు దూరభూమిఁ బడుఁ దద్భూమిం జనించుం గదా!
యెగురున్ జిల్లేడు దూదివిత్తనము లెంతే తేలికై యబ్బరం
బగు దద్వృద్ధికి నీవు చేయు ఘనచర్యల్ దేవ సర్వేశ్వరా॥ 10

మ॥ ధరణీజావళి మానవాళివలె నిద్రాబాధలం గల్గు బె
న్వేఱౌగా నీఘన సృష్టి కొండొక మహా పృథ్వీజ మస్తావనీ
ధరమున్ సూర్యుఁడు సేర భూమిఁబడి నిద్రం జెందుఁ బ్రాగాశభా
స్కరుఁడుదోఁపగ లేచి నిల్వఁబడు నాశ్చర్యంబు సర్వేశ్వరా॥ 11

మ॥ తరువుల్ కొన్నిటియందు స్త్రీపురుషభేదంబుండెడిం గొన్నిటన్
బురుషక్ష్మోణిజపుష్పసంస్థిత రసంబుం దేటి గోత్రలం బ్రసూ
నరజంబంటుఁ దదాళి స్త్రీవిటపిసూనస్థామృతం బానున
త్తఱి యప్పుప్పొడి రాలు, నంతనగు సంతానంబు సర్వేశ్వరా॥ 12

మ॥ మఱియుం జిత్రము కొన్ని వృక్షములు మాంసంబుం దినున్ వేళ్లచే
ధరలోతట్టగు పుర్వులం గొను, విచిత్రంబౌను వేఱొక్క ధా
త్రిరుహంబాత్మదళంబు లందు జిగురై తీపైన ద్రవ్యంబుతోఁ
బరఁగున్ వ్రాలిన మక్షికాళిరసముల్ భక్షించు సర్వేశ్వరా॥ 13

— పురువులు —

మ॥ భువి నీరందకయున్నఁ బెద్దచెదపుర్వుల్ పూనుచున్ నీటికై
యవనిం ద్రవ్వను బెక్కువందలడుగుల్; హా తత్క్రిముల్ మందువే
సవినైనం దడి మన్నుఁ దెచ్చు, నఖిలేశా యంత సూక్ష్మాళి కెం
తవిచిత్రాధికశక్తి నిచ్చితివి చిత్రంబౌను సర్వేశ్వరా॥ 14

మ॥ వనమందున్ బ్లవగంబు, నీట ఝుష మభ్రంబందునన్ ఖేచరం
బును, రోంపిం గ్రిములుండు నయ్యవి సుఖంబున్ గష్టమందేకనున్
జనియించున్ మను గిట్టు గోమయములోనన్ బుర్వులాశన్ సుఖే
చ్ఛను బాధన్ రుజఁగల్గు సృష్టి యమితాశ్చర్యంబు సర్వేశ్వరా॥ 15

మ॥ కలమేసంతట నిండి రోమములు గల్గన్ భూచరంబైన గొం
గళిపుర్వాత్మతనూరుహంబులు విడన్ జన్మాంతరం బొందకే
తళుకొప్పెక్కలతో ఖగంబయిన సీతాకోకచిల్కను; స
ర్వలసత్కారణ నీదుశక్తి కిది తార్కాణంబు సర్వేశ్వరా॥ 16

మ॥ తమిలోఁ బాంథగణోపకారమునకై ధర్మాత్ముఁ డొక్కండు దీ
పముఁ బెట్టంగను గాంతినిం గని మనోభ్రాంతిం గ్రిముల్ చేరుఁ ద
ల్పమయంబందున బల్లి యాపురువులన్ సంహారముం జేయుఁ బు
ణ్యము సేయంగను బోవఁ బాపమెదురౌ నవ్యక్త సర్వేశ్వరా॥ 17

మ॥ వనటం జీమల చేతఁ బట్టువడి స్వప్రాణార్థమై తన్నుకొం
చును గొంపోఁబడు నట్టి పుర్వుఁ గని మెచ్చౌనండియో కాని మిం
చిన కొండొక్క పదాయుధం బరుగుదెంచెం జీమలన్ ముక్కుచే
తను దోలెం గ్రిమి మ్రింగెడుఁగల తత్త్వంబేమి సర్వేశ్వరా॥ 18

శా॥ కానన్ సూక్ష్మపు పుర్వు నీగతిను నీగఁ బట్టు సాలీడు సా
లీనిన్ నాశము సేయు బల్లియును బల్లిని మ్రింగెడిం దొండ త
త్ప్రాణంబుం గ్రహియించుఁ బన్నగము గృధ్రంబాయహిన్ వ్రచ్చు ఝు
ద్ధీనం బాగతిఁ జేసి యీయహితవృత్తిన్ మాన్పు సర్వేశ్వరా॥ 19

— అహింస —

మ॥ నరుఁడే క్రూరుఁడు సర్వజంతుతతిలోనన్ మానవుండన్న నీ
ధరణిం గల్గిన సర్వముం గొనును స్వార్థంబూని హింసించి ము
ష్కరుఁడై వానికి స్వోపయోగమునకే కట్టుంగదా విల్వ ని
ష్కరుణుండితఁడు వీనివల్ల నుపయోగంబేమి సర్వేశ్వరా॥ 20

మ॥ తనకున్ లోఁబయినట్టి కారణము చేతన్ మేకలం గుక్కుటా
ళినిఁ బొట్టేళ్ళను గ్రామదేవతకుఁ జెల్లించున్ నిజాతీతమా
ఘనసింహంబును నీయ మెుక్కుఁ గొనఁడా తాత్పర్యంబు ఘాతోత్కరం
బును హింసించుట దైవమోర్చునను బొమ్మూఢోహ సర్వేశ్వరా॥ 21

మ॥ అవిగాకేదియొ మేలు కర్మగతిచేనైనన్ నరుండన్న సా
ధువులౌ మేకల నీకుఁగానుకలనుచుం దున్మించుం; దలంపం బరా
యువులంగొందువె? వానినట్టుల లయంబొందింప సర్వాత్మకుం
తవు కానన్ నిను హింసచేయుటగు నంతర్వర్తి సర్వేశ్వరా॥ 22

శా॥ పూర్వంబందు మఖంబు లందుఁ బశువుంబోకార్చుటల్ సత్యమా
పూర్వుల్ దానిని వేడిమంచగలయేపుం గల్గి యుండిప్పుడీ
యుర్విందాదృశ శక్తులేరి? యదియట్లుండంగ నిమ్మేరు దు
ష్కార్యంబౌ పశుహింస సేయుటధికాఘంబౌను సర్వేశ్వరా॥ 23

శా॥ రాగాశాముఖ దుర్గుణంబులను జాఱన్పిడు సత్యాగమే
యాగోద్దేశము కాని మోహమున రంభాజ్యాక్షి సంభోగముం
దాఁ గాంక్షించుచు నోరులేని పశువున్ జంపన్ సురాజ్యాక్షి సం
భోగంబో పశుమర్దనాత్తనరకంబో తెల్పు సర్వేశ్వరా॥ 24

మాయ

శా॥ దుష్టాత్ముఁడయి తన్ను దిట్టు సుతునిం ద్రోయంగ లేనట్టి స
ద్ధర్మున్ దండ్రిని గాంచి మెచ్చుకొనుగాదా బాహ్మలోకుఁ తయున్
శస్త్రంబిచ్చిన నాటకాని మది మెచ్చంబోక యాబ్రాహ్మనో
నిర్మోహ నెద మెచ్చిన ట్లిది గదా నీమాయ సర్వేశ్వరా॥ 25

మ॥ ఖరదుర్వారకరాళముద్విషమహాకాలాహివక్త్రాంతరాం
తరమందుండియు నుత్తరక్షణమునం దైనంబడంబోవు దు
ర్మాణాంబారయులేక కప్పయు నిజప్రాంతస్థమా మక్షికో
త్కరముం గామ్రింగఁగఁ జూచుచుండుసిది గాదా మాయ సర్వేశ్వరా॥ 26

మ॥ అణుశబ్దానిలవారిపావకధరాయస్కాంతవిద్యుత్ప్రభా
గుణముల్ కన్గొని నట్టివారిని జనుల్ కొండాడుచుం ద్రోలస
త్ప్రిణుతా యీప్రకృతిన్ సృజించి గ్రహియింపన్ శక్తినీ వీయ ని
న్నణుమాత్రము నుతింపబోరివియె గాదా మాయ సర్వేశ్వరా॥ 27

మ॥ దహనంబా శవముంగనంగఁ దనవిత్తంబంచు సల్లాడెనే,
యహా కష్టంపడి యీతడింతటి ధనంబార్జించెనే జ్ఞానిత
త్సహితుండై చనెనే యటంచును లసద్వైరాగ్యముం గల్గు న
ద్విహతంబానిలు చేరినంత నదిగాదే మాయ సర్వేశ్వరా॥ 28

వైరాగ్యము

శా॥ ఎచ్చోనుండి జనించు నీధరణిలో నీదేహమున్ వీడి తా
నెచ్చో కేగును జాడ్యతప్పదుకదా యీజన్మమం దిప్పుడుం
హెచ్చౌవారలు వచ్చునట్టి భవమందెవ్వారలో పుట్టి తా
చచ్చుం జచ్చి జనించుఁ గర్మమున నిచ్చల్ దేవ సర్వేశ్వరా॥ 29

శా॥ చాలై పయ్యెదలోపలన్ మెఱయు మేల్ సంపెంగపూబంతులో
సీ! బా బంగరుగిండ్లో యంచుఁ గవి వర్ణించున్ నిజంబెంచ ని
చ్చోటన్ మాంసము చీము నెత్తురు కదా జ్యోతిస్వరూపా జ్వల
త్కూటస్థా యివి బాలకాశనపు కిత్తుల్ కావె సర్వేశ్వరా॥ 30

మ॥ హితభార్యాసుతకోటి పూర్వభవమం దేకుక్కలో నక్కలో
యితఁడే పక్షియొ వీఁడు వా రెవరొ దేహిశ్రేణి జన్మించుచుం
మృతినిం బొందుట చూచుచుండియును భూమిం జాలివానిన్ గలెన్
మృతసంబంధికి నేడ్చు నివ్విధి యొగా నీమాయ సర్వేశ్వరా॥ 31

శా॥ ఈశా! పుట్టుటయేమి చచ్చుటదియేమీ శైశవంబందు నే
యాశల్ లేకయ బాలురంగలిసి క్రీడాసక్తుఁ డౌనేల స
ర్వేశా క్రీడలు పాఱియము దరయు నేవి మాఱఁగా నేల యే
లా శుక్లాన్వితరక్తమందుఁ గలుగుం బ్రాణంబు సర్వేశ్వరా॥ 32

శా॥ వీర్యంబేమిటి రక్తమేమి టరయన్ వేదాత్మ, రక్తంబుతో
వీర్యంబొందఁగఁ జేయ నేల కడఁగుం బిండజశ్రేణి యీ
యుర్విన్ స్వేదజకోటి వేఱుగతిగా నద్భుతమౌఁ గాదె నీ
కార్యంబుల్ మదినెంచ శక్యమె నమస్కారంబు సర్వేశ్వరా॥ 33

మ॥ సితకీర్తి! సృజియింపఁగోరితివి పుంస్త్రీభేదముల్ సేసితీ
గతిఁ బిండాండజకోటికేకమగు లింగంబుం బ్రసాదించి సం
తతిఁ గల్పింపఁగలేవె సృష్టికయి యెద్దారైనఁ ద్రొక్కంగ నెం
చితి విమర్శగ్రము పాలనద్ది పడియెన్ నిర్మోహ సర్వేశ్వరా॥ 34

—♦ దయ ♦—

శా॥ నిప్పుల్ గ్రక్కుచు వీచి గాడ్పులు జనానీకంబు వేచున్ మహిం
గప్పున్ ధూళియు నంతగ్రక్కనను మేఘంబుల్ బయల్ నిండిబల్
చప్పుళ్ళం పిడుగుల్ పడన్ వసుధయుం జల్లంబడన్ వర్షముం
గుప్పంగాంచి మొవందునిర్దలఁపఁడో గూఢాత్మ సర్వేశ్వరా॥ 35
మ॥ కమనీయుండయి హర్షదాయియయి రాకారాత్రినాథుండు పూ
ర్ణిమ వెల్గొందఁ బ్రవాహవేగవశమై నీటన్ బయల్పడ్డ పూ
తమహావాహినిసైకతస్థలివలెన్ ధారాధరంబుండు న
భ్రము నప్డుంగని నిన్మదిం దలప కెవ్వాఁడుండు సర్వేశ్వరా॥ 36
మ॥ జలమందుంగల ప్రాణవాయువును నాస్వాదించు శక్తిన్ ఝషా
వళికిం నత్తరు గుల్ల పక్షితతికిన్ బక్షద్వయంబున్ మృగం
బులకున్ వేగపు పర్వు గేదెలకుఁ గొమ్ముల్ తొండకున్ మేనిరం
గుల మార్పుల్ దయసేసి ప్రోతువు గదే గూఢాత్మ సర్వేశ్వరా॥
మ॥ విహగౌఘంబున కెవ్వఁడిడ్డశనముం బెట్టున్! ఘనారణ్యభూ
రుహజాలంబున కే కృపాపరుఁడు నీరుంబోసి మాచున్ మహా
మహితుండెవ్వఁడు మేఘసంఘములఁ గ్రమ్మంజేసి కుప్పంజడిన్
మహిసస్యంబులఁ బెంచునట్టి నిను సంప్రార్థింతు సర్వేశ్వరా। 38

—♦ కాలము ♦—

మ॥ జననం బందుచుఁ జచ్చుచీగతిని నిచ్చల్ జీవులుందుర్; ఘనం
బుగనౌల్ దోచియు గ్రీష్మమందివుగు చెర్వుంబోలె నాయుష్యమా
యనయంబుం గొటియూను నిన్నజననంబైనట్టి వాఁడి దినం
బున జన్మించిన వానికగ్రజుఁడు సంపూర్ణుఁడ! సర్వేశ్వరా॥ 39
మ॥ చలికాలంబును గ్రీష్మమంతటను వర్షాకాలమౌఁ గ్రీష్మమం
జలి కాలంబెకదా; యిటుల్ పవలు వెంటన్ రాత్రి యారాత్రికా
వలఁ దోఁడ్తోఁ బవలౌచు నెప్పుడును నబ్రంబా గతిన్ మూఁడుపో
కలఁ జెన్నొందెడు కాలచక్రమెపుడాగంజేతు సర్వేశ్వరా॥ 40
మ॥ దివముల్ రాత్రులు మాసముల్ ఋతువులాదిత్యేందుసంచారముల్
భవమున్ మృత్యువు బాల్యయౌవనవయోభావస్థితుల్ క్రీడలున్
నవలాయందనురక్తియున్ విషయ వాంఛల్ కాలమన్ వాగులో
బ్రవహించున్ మొదలుం దుదిం గనక చిత్రంబౌను సర్వేశ్వరా॥ 41

—♦ భూగోళము ♦—

శా॥ భూమధ్యాక్షమునుండి యుత్తరముగాఁ బోవం బవల్ గ్రీష్మమం
దోమెండౌను; జనంజనం బెరుగు, సూర్యుండంతటం గ్రుంకకే
వ్యోమంబందున దిగ్గనట్లగపడుం బోవంగ బోవన్ దివం
బౌ మాసంబులు నాఱు నాఱ్నెలలు రేయా వింత సర్వేశ్వరా॥ 42

మ॥ అమితాశ్చర్యము దక్షిణధ్రువతలంబందొక్క దేశంబుతో
సమవిస్తీర్ణము గల్గి యద్దులు సహస్రంబుల దదర్ధంబు మం
దము సౌన్నత్యము రెండువందలయి యొండన్ నీరు కాకే బృహ
ద్ధిమబంధంబను పేరనుండెడు హిమాద్రిశ్రేణి సర్వేశ్వరా। 43

మ॥ అమితంబౌ పృథునిశ్చలాంబునిధిలో నత్యుష్ణశీతప్రవా
హములం జేసితి భూరిచిత్రముగదా యట్లుగు చాయబ్బురం
పు మహావాహినులొంద సైకతముఖంబుల్ రాలి హెచ్చైన ద్వీ
పము లయ్యెంగద నీమహామహిమ నెవ్వండెన్ను సర్వేశ్వరా॥ 44

—♦ ఖగోళము ♦—

శా॥ భానుం డత్యధికోష్ణవాయునికురుంబజ్వాలితుండౌ బృహ
ద్భానుండందురు, పెక్కురెట్లు ధరకంటెన్ మించు నందురందునన్
హీనద్రవ్యములైన మచ్చలు చలత్కృష్ణాకృతిం బోల్చు నా
హా! నీదక్షత యెంతవారికి దురూహ్యంబౌను సర్వేశ్వరా॥ 45

శా॥ చంద్రుం డత్యతిశీతలుండట రజోజ్యోత్స్నాభృచ్ఛాయం బుండెడిన్
సాంద్రంబౌ హిమమై జలంబమరు, నాశ్చర్యంబగున్; గాలితే
దాదాపు వాయువిహీనమౌ యమితశైత్యంబందు నేమైన సూ
క్ష్మాద్రిస్థూలపు జీవులుండునొకొ లోకైకేశ సర్వేశ్వరా॥ 46

మ॥ సితశోణాది సువర్ణచంద్రికలతోఁ జెన్నొందు జైవాతృకుల్
సతముం దప్పక సుప్రదక్షిణములన్ సల్పంగ వెల్గొందు స
న్నుత సూర్యుండొక చిన్నచుక్క; మఱి యెంతో దీనినిన్ మించు భా
యుత నక్షత్రము లెన్నియున్నవొకదా యోంకార సర్వేశ్వరా॥ 47

మ॥ తనకుం జుట్టు ప్రదక్షిణించు గ్రహసంతానంబు, నాగాములం
దునఁ గొన్నింటినిఁ జుట్టు చంద్రులనుఁ దోడ్తో లాగుకొంచున్ వడిం
దన వెంటంగొనిపోవుచుత్తరముగాఁ దా గొప్ప వేగంబుతో
నినుఁడుం బోవుచునున్నవాఁడట యహో, యేమిద్ది సర్వేశ్వరా॥ 48

మ॥ వలయంబౌగతి భూధ్రువంబు తిరుగున్ భావింప నద్దానవే
యిలయున్ చక్రము తిర్గఁగా నిరుసుఁగా నెంతేనిఁ జూపట్టు న
ద్విలసత్తారక యైన యీధ్రువము ధాత్రింజూపఁగాఁ బట్టు నే
డులు దామిర్వదియాఱు వేలిదియె బిట్టున్ వింత సర్వేశ్వరా॥ 49

మ॥ గ్రహసూర్యోడుశశీల లొండొకటి నాకర్షించుకొంచుంటచే
విహమంచుం బడకుండు బుక్షగణముల్ లెక్కింప భూమిన్ మహా
మహులెవ్వారలు చాలవారు కలరే మైళ్ళర్బుదాతీతమై
బహుదూరంబునఁ గొన్ని యున్నవఁట యబ్రంబౌను సర్వేశ్వరా॥ 50

మ॥ బుధవంద్యా గతి నందమూపముఁగ నెప్పుం దప్పకుండన్ స్ఫుర
ద్బుధశక్రక్షితి ధారుణీజగురుమందుల్ పూతమార్తాండు ని
ర్విధి నెల్లప్డు బ్రదక్షిణించుగద యీ వేష్టించు టెల్లో కదా
విధుఁ డీభూమిని జుట్టుటెందుకొకదా విశ్వాత్మ సర్వేశ్వరా॥ 51

మ॥ భువిభౌమ్యాంగిరసార్కసంధవుల నెప్డుం జందురుల్ చుట్టుటల్
గవిపుత్రుం గురు భూజుఁ బెక్కువిధ పక్షజ్యోత్స్నలన్ శ్రీ నవే
కవిధుల్ చుట్టుట కొన్ని పూర్వగతి గాగన్ నల్వటల్ వెండి కొ
న్ని విధుల్ పశ్చిమగాము లౌట వెంగఫున్ శక్తి సర్వేశ్వరా 52

మ॥ ఘృణి భావింపఁగ నూటయొన్బది యు నాల్వేల్ మైళ్ళ దూరంబునన్
క్షణకాలంబున కేగు నాజవముతో స్వాతిన్ బయల్దేరి ధా
రుణిఁజేరన్ ముప్పది హాయనంబులకుఁ జేరున్ దీనికంటెన్ లస
త్ప్రణుతా, దవ్వున నెన్ని యున్నవొకదా తత్త్వజ్ఞ సర్వేశ్వరా॥ 53

మ॥ సదయా, భూమి యినేందుమధ్యమున రాఁ జంద్రోపరాగం బగుం
గద, యట్టే గ్రహరాజి యెప్డు తిరుగంగా నేల, హా, దీనికిన్
మొదలె ప్పిటి యన తత్కాలమున మాన్పుల్ గల్గెనే యెన్నఁడుం
జద లందీ గ్రహచార మెల్ల యెపు డంతంబౌను సర్వేశ్వరా॥ 54

మ॥ క్షుమకంటెం బరిమాణమం దధిక లక్షల్ రెట్లు మార్తాండు గో
ళము వ్యాపించును దత్సహస్రకరగోళంబున్ ఘనాగస్త్య గో
ళము దానల్బదియేడు వేల తడవల్ వ్యాప్తిన్ విశేషించు; నీ
భమునున్ మించెడు చుక్కలెన్నికలవో బ్రహ్మణ్య సర్వేశ్వరా॥ 55

మ॥ గ్రహమండలాకృతిఁ దిర్గువప్పుడును దూరంబైన యప్పట్టునన్
మిహిరాకర్షణ శక్తి తగ్గు కతనన్ మెల్లం జనున్; హేతువా
గ్రహవక్రంబునకట్టి భేదగతులున్ శ్మాచారముం గాని యా
గ్రహచారంబున కీవె మూలము నమస్కారంబు సర్వేశ్వరా॥ 56

శా॥ జీవుల్ జీవనమాచరింప నను వా శీతోష్ణయున్ నీరముల్
భౌవాతంబులు భూజునందు కలవా భౌమ్యగ్రహంబందుఁ దో
డ్డోవాలై మహియిర్వదేడు తులముల్ తూగున్ దళం బచ్చటన్
నీవాకర్షణ భేదముంచితి జగన్నిర్మాణ సర్వేశ్వరా॥ 57

మ॥ చలికాలంబగు దక్షిణార్థమున వేసంగై యుదీచ్యర్థ భూ
ములు వెల్గొందగ క్షోణియిర్వది కఱన్ మూడక్షు రేఖాంశముల్
నలువై వంగుటె దీనికారణమ దైనం దద్గతిన్ వంగఁగా
విలసత్ప్రజ్ఞుఁడ వివేకారణము కావే దేవ సర్వేశ్వరా॥ 58

మ॥ వసుధాకర్షణవాయుపీడనములున్ వహ్న్యుష్ణతేజంబులున్
వసువాదుందెను సప్తవర్ణములు భాస్వద్విద్యుదాదుల్ సము
ల్లసితార్ధద్రవముఖ్యరూపము లనల్పద్రవ్యసూక్ష్మాణువుల్
రసముల్ నీవె చరాచరప్రకృతి సర్వంబీవె సర్వేశ్వరా॥ 59

మ॥ అనిలోద్యద్గతి కీవెమూలమనఁగా నల్లెన్నడుంగాదు కా
కను వర్షౌఘము పొడ్గగన్ దినకరాఖండాగ్ని భూవాయు వె
చ్చును దానం జలనంబు గల్గెడినటంచుం గొందఱు దుర్నిష్ణమా
గొనముంగల్గుట కీవె హేతువగిదా గూఢాత్మ సర్వేశ్వరా॥ 60

—♦ నిరసనము ♦—

శా॥ కానన్ నేరడు నిన్ను రోగముఖదుఃఖవ్రాతముం బొంద, న
జ్ఞానుం డైహికకారణంబులనుచున్ భావించునే కాని తో
డ్తోనే పూర్వభవాఘపున్ ఫలమె కష్టుండౌత డెంచాడు తన్
జ్ఞానం బెందులకీయ విద్ది తగునా తత్త్వజ్ఞ సర్వేశ్వరా॥ 61

శా॥ పాపంబున్ సలుపంగఁ బోవుతఱి నప్పాపంపు కార్యంబుచే
నాపాదించెడు హీనజన్మముఖ కష్టాదుల్ తదాచారికిం
దోపం జేయవు సర్వకారణుఁడ వాదోషంబు చేయించి నీ
వాపై వానిని కష్టపెట్టుటలు న్యాయంబౌనె సర్వేశ్వరా॥ 62

శా॥ దేవా దేహము నొక్కయంత్రము వలెన్ దీపింపఁగాఁ జేసి నా
సీవాక్పాదక రేతుకాదులను నష్టే యింద్రియంబైనఁ దా
జీవంబాసిన యంత మూలఁబడు వాసిన్ దేహయంత్రంబులో
జీవం బేగతి బోసినాఁడవు మహాచిత్రంబు సర్వేశ్వరా॥ 77

మ॥ సగుణుం డందురు నిర్గుణుం డనెదరీశా నిన్నొకే పట్టునన్
సగుణుం డెట్టుల నిర్గుణుం డగును? నాశం బొంద కెల్లప్పుడున్
సగుణార్థంగాఁ గలుండ నేర్చు? గుణహీనం బైనచో నెట్లీ
జగముల్ పుట్టు మున్నె నశించును మహాశ్చర్యంబు సర్వేశ్వరా॥78

శా॥ దాసోహంబన నొండునన్న తరువాతం గాని యెవ్వైన భా
గ్యాసౌఖ్యంబు సరుం జెలుంగఁడు గదా యద్దానినే హాయితో
గాసిం గూడి సృజించి నావమరులం గల్పింప వెన్వెంట రా
కాసుల్ కల్పితులైరి సృష్టి సలుపంగా నేల సర్వేశ్వరా॥ 79

మ॥ నదిలోనన్ లహరీవశంబునను నానాపలరుల్ పూరి పృ
ష్ఠుదళవ్రాతము దాటుచున్ విసువుచుం గంపించు; వేగంబుచే
లెదరం జేరెడి సత్కాలము జనుం; దగ్నిపు జప్పుల్ వర
పృథ్వి నిన్నుం గనుగొంతి కాలము నాఁగింపంబొందు సర్వేశ్వరా॥ 80

మ॥ ఒకబంగారము లోహకారకుఁడు నేకంబై సతుల్ నామ
రూపకభేదంబులు కల్గ సొమ్ములను సల్పన్ మించు బంగారు కదా
త్మ్నమే ఘూనకవి యెల్ల నోమునిగణాత్మారాము తత్తి నే
సకలంబున్ భవదాత్మకంబగును చిత్సత్తాని సర్వేశ్వరా॥ 81

మ॥ మృగసందోహమొకన్ సిజాత్మజులనే ప్రేమించు దాంపత్యమే
ఖగముల్ కోరును కాని మానిసి కిసంభోగ్యాకేచ్ఛలం గొనన్ ఘనం
బుగఁ దాపత్రయముంను నరుడు లలనా పుత్రాదులన్ కంటు జా
లగఁ గోరున్ ఘన మిట్టి సృష్టి యాకేలా నీకు సర్వేశ్వరా॥ 82

—♦నిరాకారవర్ణన♦—

మ॥ ఇనచంద్రావని తారకల్ సకల మీవే కావె; నీమాయచేఁ
దనవోలెంబరు నెంచుటల్ సహజమా; దానన్ నిరాకార నిన్
మానుజాకారముగా నరుండు దలఁచున్ సర్వాత్మ నిన్నెన్నుచో
శునకాకారముగా నినున్ శునక మెంచుంగాదె సర్వేశ్వరా॥ 83

శా॥ నీకున్ భార్యయు బిడ్డలుంగలరె యోనిర్మోహ నీవుంగృపా
లోకంబిచ్చుచు నాశ్రితావళికి మేలుంజేసి తచ్ఛాత్రివా
నీకంబున్ హరియింతువంట మదిలో నీనిర్గుణంబెన్న లో
కైకా యాశ్రితపక్షపాతమతి వెట్లౌ దయ్య సర్వేశ్వరా॥ 84

శా॥ ప్రాంచద్భక్తినిఁ గోరికల్ సఫలమైనంతం బ్రపంచంబునన్
లంచంబిచ్చెదనందు్రి పక్వఫలముల్ కైంకర్యముల్ మూఢులై;
కొంచంబైనను నిరు కర్మగతిఁ గోర్కుల్ వ్యర్థమైనన్ నిజం
బెంచన్ నీదగు చేతకై ప్రతిఫలం బిచ్చింతె సర్వేశ్వరా॥ 85

మ॥ గొనముల్ లేవు నికారశూన్యుఁడవు నీకున్ లోకపుంజంబుతోఁ
బనియేమీ, యసలీప్రపంచము సృజింపం గోర్కె యేలా జనిం
చెను, నినిశ్చలచిత్తకంధి యెటులెం తే గాలిలేకే కలం
గెను వాంఛోరుతరంగ మెక్కటనఁ గల్గెన్ దేవ సర్వేశ్వరా॥ 86

శా॥ రసాహీనములౌచు నోడి సుజనవ్రాతం బిలంగూలుటల్
శిక్షల్ పొందక విఘ్నముంగనక సుశ్రీ గూడి దుష్టోత్కరం
బక్షీణంబుగ వృద్ధిఁ గంట గన జోక్యంబేమి లేకుండనే
సాక్షీభూతుఁడ వంచు నెంచెద మదిన్ సర్వాత్మ సర్వేశ్వరా॥ 87

మ॥ గొనముల్ పూజ్యము నిర్వికారుఁడవు కోర్కుల్ లేవు రూపంబు లే
దనురాగాహితధర్మకర్మరహితావ్యక్తుండ వౌదేమి లే
దనఁగా శూన్యుఁడ వీవు లేనని యెగా యట్లైన యీసృష్టి యె
వ్వనిచేఁ గాక తనంతఁ దా నెటులఁ బోవంజాలు సర్వేశ్వరా॥ 88

శా॥ ఏరంగున్ వహియించు నూర్ధ్వనదం బేవర్ణమున్ లేని నీ
రారంగుం బ్రతిబింబితచ్ఛలనమైనందుంగదా యట్టులే
యేరూపంబున నాత్మనిన్ దలఁతురో యేరూపమున్ లేని నీ
వారూపంబునఁ దోఁచు చుందు వఘపుణ్యాభావ సర్వేశ్వరా॥ 89

శా॥ భక్షింపంబడు నెల్క యామెలుకనున్ భక్షించు మార్జాలమున్
శిక్షింపంబడు కూళ యాకుమతినిన్ శిక్షించు భూపాలుఁడున్
రక్షింపంబడు పాపఁ డాశిశువునున్ రక్షించు వారీవె యీ
యక్షీణాగణితాఖిలాకృతుల్ నీ వౌ దయ్య సర్వేశ్వరా॥ 90

మ॥ తమముం బాపెడు దీపముల్ విడక క్రిందన్ నీడ యున్నట్టులం
దమముం బాపెడు జ్యోతి వైన నిడు [illegible] నిన్మాయ పం
కముఁ దాఁ గున్నరపుర్వనంటనిగతిం దన్మాయ నిన్నంట దా
గమముల్ నిన్ను నుతింప నేరవన నే నల్పుండ సర్వేశ్వరా॥ 91

శా॥ కర్మం బంటమి జన్మమాఁగవు నిరాకారుండ వాగ్యోడనై
ధర్మాధర్మములేక స్త్రీపురుషభేదం బేమి లేకుండ దే
శర్మంబియవు దుఃఖమిదోయావు నిజసత్యంబులా లేవు, నీ
మర్మం బెంచఁగ నాకసాధ్యమె మహాత్మా దేవ సర్వేశ్వరా॥ 92

మ॥ ఒకఁడే సూత్రము పెక్కుపూసలను మధ్యంబులం దీప్తము
త్పకదంబాబుల నెక్కెలాగున నొకం తత్త్వానమ్యంబునన్ బెక్కుమూ
పకమౌ లక్ష్ము చరాచరాత్మకము సర్వంబుం గనెపుంగనుం
యకలంకా పరమాత్మ నిత్య యమిపుణ్యాభావ సర్వేశ్వరా॥ 93

— ♦ నిరాకార ప్రార్థన ♦ —

శా॥ నినే సృష్టి [illegible] దిడిగముల [illegible] నివె [illegible]
[illegible]
[illegible]
[illegible] సర్వేశ్వరా॥ 94

శా॥ [illegible] రహిం [illegible]
[illegible]
[illegible] దేవము [illegible]
[illegible] సర్వేశ్వరా॥ 95

శా॥ ఆగ్రశ్రేణిక నొక్క నేరని నే నన్యాయంబుం గుర్క
నాత్మ కరాల సేనికి పడి సాదిలను నా కే లేదనే [illegible]
నిగ్రాహ్యంబుగ నా తెకదాడి దుఃఖావ పాత్రునిఁ జేసిన్ నన్ను ని
మగ్నుం జేసెన్ గతపాపుఁగా నిలుపు మాత్మారామ సర్వేశ్వరా॥96

మ॥ ఎవనిన్ ముక్తజనాళి యనయము దామిచ్ఛింపకే కొల్తురో
యెవఁ డత్యున్నత చిద్గ్రామములనుఁ దానే పూర్ణ వసించియుండునో
యెవఁ డా యుగ్మరహితాంతరాలకును దానిచ్చెన్ దయాం దేజ మం
త్యవిహీనుం డని డెట్టి నిన్ గొలుతు నంతర్వర్తి సర్వేశ్వరా॥ 97

మ॥ భువివాతాగ్ని జలాభ్ర భాంతులు గ్రహంబుల్ దిక్కులుం గాలమున్
రవి చంద్రుండు చరాచరంబులును సర్వంబున్ లయం బొందఁగా
నెవియున్ లేని మహాంధకార సమయమం దేకంబుగా నొంటిమై
యెవఁ డుండుం బరమాత్ముఁ డట్టి విభుని న్నే గొల్తు సర్వేశ్వరా॥ 98

మ॥ ఇలయుం గాలము వర్ష సస్యములు తామెవ్వానికిన్ లీలలో
కలరూపుల్ క్రియలయ్యు పరాక యెవఁడగా ప్రిహ్యాండో యెవ్వానిసన్
దలఁపన్ జ్ఞానము భక్తి ముక్తియుల సత్తత్త్వంబు వైరాగ్యముం
గలుగుం దదివ్యమలాత్ము శాశ్వతుఁ గడుం గొల్తు సర్వేశ్వరా॥99

మ॥ పరమాత్ముం గుణహీను నచ్యుతుఁ బరబ్రహ్మంబు సంసారసం
హారు నవ్యక్తు విచిత్రనాకు నిజరూపాన్ఛన్న సర్వస్థిరా
స్థిరు నిర్వాణవిభున్ సనాతను మహాదేవున్ మహార్తీశ్వరో
త్కరసంవేద్యు నిరంజనుం దలఁతు డెందంబందు సర్వేశ్వరా॥ 100

శా॥ శ్రీమచ్ఛాశ్వతమూర్తి పీఠుఁడవు సచ్చిద్విశ్వ దూరుండ వీ
వే నా యన్ నిఖిలంబు మునిచెదవు నీవే స్థూలసూక్ష్ముండవీ
వే మూలంబవు బుద్ధి కేతుఁడవు నీవే సర్వమైయుండెదో
స్వామీ నీమహిమంబనంతము నమస్కారంబు సర్వేశ్వరా॥ 101

సీ॥ భారతీయుండ శాఖుండ నాపస్తంబసూత్రుండ గౌండిన్యగోత్రజుండ
బాడి తాగ్రేసరమునందు నగుకు సత్యధనికి పుత్రేయుండ నాలుపేల
నాఁడను ముత్తాత పేలను జలముల రాజనఁ గొలఁదలరారు తాత
కొండల రాజనకుం జెలువయ్య యప్పయ్య నాగలిగి రండిగ్రిజుండు

గీ॥ నలువయకు సతి పిచ్చమ్మ నలసను జని
యుంచితిమి వేంకటప్పయ్య యేనును గరు
నాస్తినుసఁగ సుబ్బారావనంగి నాద
రియు ద్వితీయుండ లక్ష్మినారాయణుండ॥ 102

గీ॥ మఱియు భారత గర్భనామకథ వ్రాసి
నట్టి మూడవదీయోట నమరపురికి
నరిగి నట్టి మజ్జనకున కంకితముగ
వ్రాసినాఁడ నీ సర్వేశ్వర శతకంబు॥ 103

సంపూర్ణము